# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 280

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | ఆదివారం 13, ఏప్రిల్ 2025




హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం కరీంనగర్ నగరంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయయాత్ర ర్యాలీకి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కేటాయించిన బందోబస్తును కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం స్వయంగా పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ర్యాలీ కొరకు కేటాయించబడిన పోలీసు కమాండ్ కంట్రోల్ బస్సులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాటి పని తీరును పరిశీలించారు.



# రజతోత్సవ సభకు.. భారీ ఏర్పాట్లు

- మేలో డిజిటల్ సభ్యత్వ నమోదుకు శ్రీకారం
- వెనువెంటనే సంస్థాగత నియామకాలు

## ఏడాది పాటు బీఆర్ఎస్ సంబురాలు

**నియోజకవర్గానికి 500 మందికి శిక్షణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

ఈ నెల 27న ఎల్కతుర్తి వద్ద జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహణ కోసం ఏర్పాట్లు ఘనంగా చేపడుతున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. శనివారం కరీంనగర్ కు వచ్చిన ఆయన ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశమై సభ ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ సభ కోసం జరుగుతున్న సన్నాహాలను వివరించారు. 24 ఏళ్ళు పూర్తి చేసుకొని25 వ యేట అడుగుపెట్టడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఎన్నో అవమానాలు.. అవహేళనలు..అనుమానాల మధ్య పుట్టిన పార్టీ తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతూ నిలదొక్కుకొని రాష్ట్రాన్ని సాధించగలిగిందన్నారు. గులాబీ జెండాను చూపితే ప్రజలు తెలంగాణ జెండాగా గుర్తు చేస్తారని.. ఇంటి పార్టీగా బీఆర్ఎస్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న దని కేటీఆర్ వివరించారు. సభకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు పోలీసులు తమ వైఖరి తేల్చకపోవడంతో హైకోర్టును ఆశ్రయించామన్నారు. ఈ నెల 17లోగా సమాధానం ఇవ్వాలని హైకోర్టుకు ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. - కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

### రెండు పార్టీలది ఒకే రీతి

కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలు ఒకే రకంగా వ్యవహరిస్తున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. ఒక పార్టీ సంచులు మోస్తే.. మరో పార్టీ చెప్పులు మోసే దని ఆయన ఎద్దేవా చేశారు.ఎల్ ఎం డీలో కేవలం ఏడు టీఎంసీల నీరు మాత్రమే ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఏప్రిల్, మే మాసంలో కూడా మానేరు ఒక సజీవధారగా ప్రవహించిందని గుర్తు చేశారు. ఒక చిన్న పర్రె పడితే కాళేశ్వరంను బదనాం చేశారని ఆయన కాంగ్రెస్, బీజేపీపై మండిపడ్డారు. ఎస్ ఎల్ బీ సీలో 8 మంది చనిపోతే ఎన్ డీ ఎస్ ఏ ఎందుకు రాలేదని నిలదీశారు. భూకంపం వచ్చినా తట్టుకొని నిలబడింది కాళేశ్వరం ప్రాజెక్టు అని గుర్తు చేశారు. వెంటనే మేడిగడ్డ నుంచి రైతులకు ఇప్పటికైనా నీరివ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

3



4

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ
- మహిళా ప్రాంగణంలో ఈ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ప్రారంభం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని కోటీశ్వరులు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటివి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు.


మున్నూరుకాపు గర్జన
సన్నాహక సమావేశం
వొంటెల రత్నాకర్
రాష్ట్ర మున్నూరుకాపు సంఘం
లీగల్ సెల్ చైర్మన్
కోల సంపత్ రెడ్డి
రాష్ట్ర మున్నూరుకాపు సంఘం
లీగల్ సెల్ వైస్ చైర్మన్
తేది : 13-4-2025 ఆదివారం రోజున
వేదిక : జలవిహార్, హైదరాబాద్ సమయం : ఉ ॥ 10గం॥లకు
హర్కల చక్రధర్
జిల్లా మున్నూరుకాపు సంఘం
లీగల్‌సెల్ అధ్యక్షులు, కరీంనగర్
ఉప్పు రాజు
జిల్లా మున్నూరుకాపు సంఘం
లీగల్‌సెల్ అధ్యక్షులు, పెద్దపల్లి
మారిశెట్టి ప్రతాప్
జిల్లా మున్నూరుకాపు సంఘం
లీగల్‌సెల్ అధ్యక్షులు, జగిత్యాల
గుర్రం ఆంజనేయులు
జిల్లా మున్నూరుకాపు సంఘం
లీగల్‌సెల్ అధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల
ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్నూరుకాపు న్యాయవాదులు అందరూ హాజరుకాగలరని మనవి

# రజతోత్సవ సభకు భారీ ఏర్పాట్లు

- ఏడాది పాటు బీఆర్ఎస్ సంబురాలు
- మేలో డిజిటల్ సభ్యత్వ నమోదుకు శ్రీకారం
- వెనువెంటనే సంస్థాగత నియామకాలు
- నియోజకవర్గానికి 500 మందికి శిక్షణ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

ఈ నెల 27న ఎల్కతుర్తి వద్ద జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహణ కోసం ఏర్పాట్లు ఘనంగా చేపడుతున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. శనివారం కరీంనగర్ కు వచ్చిన ఆయన ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశమై సభ ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సభ కోసం జరుగుతున్న సన్నాహాలను వివరించారు. 24 ఏళ్ళు పూర్తి చేసుకొని25వ యేట అడుగుపెట్టడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఎన్నో అవమానాలు.. అవహేళనలు..అనుమానాల మధ్య పుట్టిన పార్టీ తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతూ నిలదొక్కుకొని రాష్ట్రాన్ని సాధించగలిగిందన్నారు. గులాబీ జెండాను చూపితే ప్రజలు తెలంగాణ జెండాగా గుర్తు చేస్తారని.. ఇంటి పార్టీగా బీఆర్ఎస్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నదని కేటీఆర్ వివరించారు. సభకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు పోలీసులు తమ వైఖరి తేల్చకపోవడంతో హైకోర్టును ఆశ్రయించామన్నారు. ఈ నెల 17లోగా సమాధానం ఇవ్వాలని హైకోర్టుకు ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు.



## మూడు వేల ఆర్టీసీ బస్సులు

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతీ యేటా వేడుకలు నిర్వహిస్తున్నదని.. రజతోత్సవ సభ కూడా అందులో భాగమే తప్ప ప్రభుత్వంపై యుద్ధ భేరి కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. తమకు వేరే రకమైన ఆలోచన కూడా లేదన్నారు. పాతికేళ్ళ ప్రస్తానాన్ని కొనగించే సందర్భంగా శాంతియుతంగా.. ప్రజాస్వామ్యబద్ధంగా సభను నిర్వహించుకునేందుకు అనుమతించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. ఎల్కతుర్తి వద్ద 1250 ఎకరాల ప్రాంగణంలో సకల సదుపాయాలతో సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్కింగ్ కోసం వేయి ఎకరాలు కేటాయించామన్నారు. అలాగే అన్ని ప్రాంతాల నుంచి తరలివచ్చే కార్యకర్తల తరలింపు కోసం ఇప్పటికే ఆర్టీసీకి 10 కోట్లు చెల్లించి 3 వేల బస్సులు ఇవ్వాలని కోరామని.. సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే ప్రైవేటు బస్సులు.. ఇతర వాహనాల ద్వారా లక్షలాదిగా ప్రజలు తరలిరానున్నారని కేటీఆర్ వివరించారు. పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకానుండటంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 10 లక్షల వాటర్ బాటిళ్ళు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, వైద్య శిబిరాలు, టాయిలెట్లు, వైద్యుల బృందాలతో ఏర్పాట్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు 2వేల మంది వాలంటీర్లను ఇప్పటికే నియమించామని కేటీఆర్ తెలిపారు.

## ఏడాది పాటు సంబురాలు

బహిరంగసభ తర్వాత రజతోత్సవ సంబురాలను ఏడాది పాటు నిర్వహించబోతున్నామని కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమైన వారందరినీ ఒక దగ్గరకు చేర్చుతూ నాటి ఉద్యమ ఘట్టాలను మరోమారు గుర్తు చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని ఆయన వెల్లడించారు. రజతోత్సవ సభ తర్వాత మే నెలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతామని.. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి డిజిటల్ పద్ధతిన సభ్యత్వ నమోదు జరుగుతుందని ఆయన వివరించారు. సభ్యత్వ నమోదు పూర్తయిన తర్వాత పూర్తి స్థాయిలో సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారిస్తామని కేటీఆర్ ప్రకటించారు. వార్డు, గ్రామ, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో కమిటీలను నియమిస్తామని.. దసరా వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత రాష్ట్ర అధ్యక్ష పదవికి ఆనవాయితీ ప్రకారం ఎన్నిక నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. కమిటీల నియామకం పూర్తయిన తర్వాత జిల్లా పార్టీ కార్యాలయాల ద్వారా కార్యకలాపాలను వేగవంతం చేస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా 500 మందిని చొప్పున ఎంపిక చేసి సుశిక్షితులైన కార్యకర్తలుగా తీర్చిదిద్దేలా శిక్షణ ఇవ్వనున్నామని కేటీఆర్ వివరించారు. కాంగ్రెస్, బీజేపీ అన్యాయం, అరాచకాలు.. దుర్మార్గ పాలనను ఎండగట్టేందుకు కార్యకర్తలు కార్యక్రమాలు రూపొందిస్తారన్నారు. టీఆర్ఎస్ సాధించిన విజయాలు.. పోరాటాలు.. త్యాగాలు ప్రజల దృష్టికి తీసుకువచ్చేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలన తీరును ప్రజలు బేరీజు వేసుకునేలా చేస్తామన్నారు. సాంస్కృతికంగా కూడా ప్రజలకు గుర్తు చేసేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈలోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

### రెండు పార్టీలది ఒకే రీతి

కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలు ఒకే రకంగా వ్యవహరిస్తున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. ఒక పార్టీ సంచులు మోస్తే.. మరో పార్టీ చెప్పులు మోసేదని ఆయన ఎద్దేవా చేశారు.ఎల్ ఎం డీలో కేవలం ఏడు టీఎంసీల నీరు మాత్రమే ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఏప్రిల్, మే మాసంలో కూడా మానేరు ఒక సజీవధారగా ప్రవహించిందని గుర్తు చేశారు. ఒక చిన్న పర్రె పడితే కాళేశ్వరంను బద నాం చేశారని ఆయన కాంగ్రెస్, బీజేపీపై మండి పడ్డారు. ఎస్ ఎల్ బీ సీలో 8 మంది చనిపోతే ఎన్ డీ ఎస్ ఏ ఎందుకు రాలేదని నిలదీశారు. భూంకంపం వచ్చినా తట్టుకొని నిలబడింది కాళేశ్వరం ప్రాజెక్టు అని గుర్తు చేశారు. వెంటనే మేడిగడ్డ నుంచి రైతులకు ఇప్పటికైనా నీరివ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. హెచ్ సీ యూ భూములపై కాంగ్రెస్ మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారని.. తమది కాని భూమిని తనఖా పెట్టడం తప్పా కాదా అన్నది కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జీవీ రామకృష్ణారావు, రసమయి బాలకిషన్, పుట్ట మధు, సతీష్ బాబు, కోరుకంటి చందర్,చల్లా హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.





## చల్మెడలో గ్రాడ్యుయేషన్ డే..

### హాజరైన కేటీఆర్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ పట్టణంలోని బొమ్మకల్ వద్ద గల చల్మెడ ఆనందరావు మెడికల్ సైన్స్ కాలేజీలో శనివారం ఎంబిబిఎస్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాను అందజేశారు. ఈ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా..కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సింహారావు, ఎమ్మెల్యే సంజయ్, డైరెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు మెడికల్ కాలేజీ యజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో వైద్య రంగానికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు. ప్రతీ ఒక జిల్లాకు మెడికల్ కాలేజీని మంజూరు చేసామన్నారు. కష్టపడి వైద్య విద్యను అభ్యసించిన వారందరూ పేద వర్గాలకు మెరుగైన వైద్యం అందించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రతీ ఒక్కరూ మరింత ఉన్నత కోర్సుల్లో నైపుణ్యతను పెంపొందించుకొని ప్రజలకు సేవ చేయాలని కోరారు.

## ఈనెల 18,19న ఆహ్వానిత హాకీ టోర్నమెంట్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఈనెల 18, 19 తేదీల్లో 5ఏ సైడ్ ఓపెన్ ఆహ్వానిత హాకీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా హాకీ సంఘం అఫీషియేటింగ్ కార్యదర్శి మహమ్మద్ తారిక్ అలీ తెలిపారు. టోర్నమెంటును కరీంనగర్ జిల్లా హాకీ సంగం సౌజన్యంతో హమీద్ 11 హాకీ, ఫిట్నెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు జిల్లాలోని క్రీడాకారులు అందరూ పాల్గొనవలసిందిగా కోరినారు. పాల్గొన్న క్రీడాకారులందరికీ ఉదయం సాయంత్రం భోజన సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు, విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడునని తెలిపారు ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 15 లోగా మహమ్మద్ తారిక్ అలీ మొబైల్ నెంబర్ 7075667465 నందు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవలసినదిగా కోరారు.

## 45వ డివిజన్లో బీజేపీ బస్తీ బాట

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పుర్సస్కరించుకొని శనివారం కరీంనగర్‌లోని 45వ డివిజన్‌లో బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. బీజేపి 45వ డివిజన్ నాయకులు వాసాల అఖిల్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సర్దార్ బల్‌బీర్ సింగ్, బీజేపీ 45వ డివిజన్ శక్తికేంద్రం ఇంచార్జి బొడ్డు అశోక్ కుమార్‌లు డివిజన్ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల చదువు, వారికి అందజేస్తున్న ఆహారం, ఆహార నాణ్యత, అంగన్‌వాడీలో ఉన్న వసతులు, అలాగే గర్భిణీ స్త్రీలకు ఇచ్చే కోడిగుడ్లు, పాలు, బాలామృతం తదితర విషయాలను అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ బూత్ అధ్యక్షులు పగడాల సందీప్, కార్యకర్తలు కుమ్మరి దినేష్, ఇందర్, పసికంటి వేణు పాల్గొన్నారు.



## ఘనంగా పౌర్ణమి యజ్ఞం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** స్థానిక కరీంనగరంలోని సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పౌర్ణమి యజ్ఞం ఘనంగా జరిగింది. సముద్రాల రాజమౌళి– ప్రణీత రాణి, పసుల శశికాంత్– శ్రావణి, కార్యదర్శి ఇంజనీర్ శ్రీ కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్ యజ్ఞం లో పాల్గొనగా శ్రీ శంకర్ ఆర్యన్ గారు హనుమాన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు హనుమంతుడు యొక్క వీరత్వాన్ని, గొప్పతనాన్ని వివరిస్తూ యజ్ఞం గావించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు,సమితి అధ్యక్షులు శ్రీ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి శ్రీ మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ( వాసుదేవ హాస్పిటల్ ), రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.



## అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సాంఘిక శాస్త్రం ద్వారా విద్యార్థులకు సామాజిక అవగాహన పెరుగుతుందని ముఖ్యంగా సమాజంలో నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి స్పష్టంగా తెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్లో విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించినటువంటి సాంఘీకశాస్త్ర ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రశంసా పత్రాల ప్రధానం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సాంఘీకశాస్త్రంలో పట్టు సాధించాలనే పట్టుదల కల్గి ఉండాలని, విషయాలను సమగ్రంగా తెలుసుకోవడం, సమాజం పట్ల చక్కటి అవగాహన కల్గుతుందని తెలుపుతూ నేడు చాలా మంది అవగాహనలేమితో ఉండడం చాలా విచారకరమని మరియు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు అన్ని రకాలుగా అత్యుత్తమ బోధనతో పాటు శిక్షణ ఇప్పిస్తు విషయంలో పట్టు సాధించే విధంగా ప్రణాళికను రూపొందించి చక్కగా అమలుపరుస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో గత నెలలో న్యూఢిల్లీకి చెందినటువంటి ప్రముఖ పోటి పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి అంతర్జాతీయ సాంఘిక శాస్త్రం ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి బొంగోని కార్తికేయ, 6వ తరగతి, బంగారు పతకం, హరి శ్రీహరిణి, 8వ తరగతి, బంగారు పతకం, యం. విఘ్నేష్చంద్ర 8వ తరగతి, రజత పతకం మరియు యం. హిమేశ్ చంద్ర, 9వ తరగతి, బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు విజేతలకు అభినందనలు తెలియజేసి పుష్పగుచ్ఛాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానంచేసి భవిష్యత్ మరిన్ని ఘనవిజయాలను నమోదు చేసి పాఠశాలకు వన్నె తేవాలని చెప్పారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ
- మహిళా ప్రాంగణంలో ఈ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ప్రారంభం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారిని కోటీశ్వరులు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటివి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఈ ఆటో డ్రైవింగ్లో మహిళలకు శిక్షణ ఇచ్చి వారు ఆటో కొనుగోలు కోసం పెట్టుబడి సాయం చేస్తూ ఉపాధి మార్గాన్ని చూపిస్తామని అన్నారు. ఈ ఆటోలను పైసా ఖర్చు లేకుండా నడుపుకోవచ్చని, తద్వారా రోజు వారి ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. జీవన ప్రమాణానికి, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం అవసరమైన ఈ రోజుల్లో స్వయం ఉపాధి మహిళలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ ఇంతకుముందు మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇచ్చే వారమని అన్నారు. మహిళలు విభిన్న రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామని తెలిపారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగాలలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జైభారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ప్రాంగణం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర పాల్గొన్నారు.



## న్యాయానికి దారిది..?

**అక్రమ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదు**

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లోని నివసించే మాటూరి గోపాల్ తన సొంత స్థలానికి ఆనుకొని ఉన్న గోడ మీదుగా అక్రమంగా నిర్మాణం జరుగుతోందని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ నిర్మాణం వల్ల తమ ఆస్తికి భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఇది మున్సిపల్ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పరిస్థితిని పరిశీలించి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని బాధితుడు మాటూరి గోపాల్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే అక్రమ నిర్మాణాల వల్ల ప్రజల ఆస్తులకు, భద్రతకు హానీ కలగకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోని న్యాయం చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి




**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సమానత్వం మతాన్ని అనుసరించే స్వేచ్ఛ కు భంగం కలిగించే రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జాతీయ సమితి పిలుపు మేరకు సిపిఐ ఆధ్వర్యంలో కామన్ చౌరస్తా లో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మంద బలంతో పార్లమెంట్ ఉభయ సభల్లో వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చి ఆమోదం తెలిపిందని హెద్దేవ చేశారు. సమానత్వం మతాన్ని అనుసరించే స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా సవరణ చట్టాన్ని తెచ్చారని, దీనివల్ల మైనార్టీ సమాజం యొక్క స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ టిడిపి, జెడియు పార్టీల సహకారంతో ఓటింగ్ ద్వారా చట్టాన్ని ఆమోదం చేసుకోవడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీలను అభివృద్ధి కాకుండా చేయాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని పార్లమెంటుకు తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, కిన్నెర మల్లక్క నాయకులు సత్యం, కూన రవి,యం ఏ బేబీ, ఆశీనా ఖాన్, సఫిన్ సుల్తానా, సాహిమ్ బేగం, రజియా, కాజామియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- పంటకాలం పూర్తయ్యే వరకు సాగునీరు అందించాం
- తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు
- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



**చొప్పదండి, ఎలగందల్ టైమ్స్:** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, యాసంగి పంట కాలానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించామని, తరుగు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండల కేంద్రంలో, గంగాధర మండలం కురిక్యాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 72 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే శ్రీపాద సాగర్, ఎస్ ఆర్ ఎస్ పి, కడెం వంటి ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ, త్రాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలీన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోళ్లలో కట్టింగ్, కోతలు లేకుండా చూడాలని అన్నారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం సొమ్ము వచ్చేలా వెంట వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బీర్ల వెంకటేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మనపల్లి తిరుమల తిరుపతి, ఎంపీడీవోలు ఎమ్మార్వోలు, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** అంజనాద్రి గుట్టపై హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలను శనివారం వైభవంగా నిర్వహించారు. పంచామృతాలు సుగంధ ద్రవ్యాలతో ఫల పంచామృతాభిషేకం నిర్వహించి హోమం చేశారు. విశేష అలంకరణ హారతిలో అర్చన చేసి అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

## బైక్ ఒకరిది.. ఫైన్ మరొకరికి



**కరీంనగర్ టౌన్ ఎలగందల్ టైమ్స్:** వాహనాలకు ఫైన్ వేసే విషయంలో కరీంనగర్ పోలీసుల తీరు విమర్శలకు అవకాశం ఇస్తుంది. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తుంటే కొందరు పెడచెవిన పెడుతుండడంతో పోలీసులు ఫైను విధిస్తున్నారు. ఇది వారి విధుల్లో భాగమైన ఒకరికి బదులు మరొకరికి ఫైన్ విధించడం వాహనదారుల ఆగ్రహానికి కారణమవుతుంది. అసలు జరిగిందేంటంటే.. ఈనెల 11వ తేదీన టీవీఎస్ జూపిటర్ వాహనంపై ఫోన్ మాట్లాడుకుంటూ వెళుతున్న వాహనదారున్ని పోలీసులు ఫోటో తీసి చలాన్ల వివరాలను రిజిస్ట్రేషన్ నెంబర్ తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ కు పంపించారు. అయితే అసలు వాహనదారుడికి ఫైన్ వివరాలతోపాటు ఫోటో క్లిప్పింగ్ రావడంతో ఆ బైకు తనది కాదని తన నెంబర్ ప్లేట్తో మరొకరు వాహనాన్ని నడుపుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



## అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నాణ్యత విద్యను అందించాలని మరియు వారికి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని మరియు విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు నాణ్యతమైన విద్యతో పాటు ప్రోత్సాహంతో అందిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన పెంపొందించాలని సూచించారు. పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.





## కనుల పండువగా చండీహోమం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** చైత్ర పౌర్ణమి సందర్భంగా శనివారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో దుర్గా భవానీ అమ్మవారికి ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవ, సహస్ర దీపారాధన పూజలు జరిగాయి. పూజల్లో ఆలయ కమిటీ బాధ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## బిజెపికి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం

**జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం, త్యాగాలతో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి , ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్‌లో గావ్ చలో/బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరులోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో, జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. కాంగ్రెస్ ముక్త్ భారత్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం బిజెపి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి యాడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్రస్ నేడు గల్లంతయిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి వచ్చిందని, కమలం శక్తి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.





## జయపాల్ రెడ్డి అన్నప్రసాదం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న హనుమాన్ స్వాముల బిక్ష మూడవ రోజుకు చేరింది. కొత్తపల్లి లోని జయపాల్ రెడ్డి ఫామ్ హౌజ్ లో అన్నమనేని రాంప్రసాద్ అన్నదాతగా వ్యవహరించగా... పలువురు ఆంజనేయ స్వామి దీక్షపరులు, ఆంజనేయ భక్తులు హాజరయ్యారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. దాదాపు 300 మంది ఆంజనేయ స్వాములకు గురుస్వామి డి సంపత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందజేశారు. పది మంది మహిళా సేవకులు హాజరై... సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ డి సంపత్ తోపాటు హనుమాన్ దీక్షాపరులు గొల్ల రవిస్వామి, గడప నాగరాజు గురుస్వామి, శ్రావణ్, శ్రీను పటేల్, విజయ్, రాఖీ స్వామి, కొమురయ్య, మల్లేషం, శివ, కుమార్, మల్లేషం చారి, ఆంజనేయ స్వాములు, మహిళా సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఐక్యంగా ఉండాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగి ఆదివారం హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహించే మున్నూరు సన్నాహక సమావేశానికి మున్నూరు కాపులు అధిక సంఖ్యలో విచ్చేసి మున్నూరు కాపు సన్నహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ మున్నూరు కాపులను కోరారు. శనివారం మంకమ్మ తోట లోని మీకోసం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం లో మాట్లాడారు. కుల గణన సర్వే లొ బలమైన సామాజిక వర్గం గా ఉన్న మున్నూరు కాపులకు తీవ్ర నష్టం జరుగుతుందని, కులగణాలలో మున్నూరు కాపులకు జరిగిన అన్యాయం పై సమిష్టిగా పోరాటం చేయాలని నిర్ణయించి మున్నూరు కాపు సన్నాహక సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మున్నూరు కాపులు అందర్నీ సంఘటిత పరిచేందుకు, మే నెలలో జరిగే మున్నూరు కాపు గర్జన




విజయవంతనికి పోస్టర్ ఆవిష్కరణ 33 జిల్లాల నుంచి వచ్చే అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి జాతీయ రాష్ట్ర ముఖ్య మున్నూరు కాపు కుల బాంధవులు హాజరు కావటం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెరకొండ సంతోష పటేల్, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వొంటేల రత్నాకర్, రాష్ట్ర కార్యదర్శి కొప్పుల అజయ్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, జిల్లా సమన్వయకర్త బొల్లం లింగమూర్తి, మంకమ్మ తోట మున్నూరు కాపు అధ్యక్షులు ముప్పిడి సునీల్, కుల బాంధవులు పాల్గొన్నారు.

# 17వ డివిజన్‌లో బస్తీ మే చలో



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** 17వ డివిజన్లోబస్తీ మే చలో కార్యక్రమంలో భాగంగా శనివారం వికలాంగుల కాలనీ కమ్యూనిటీ హాల్ లో 363 బూత్ అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ అధ్యక్షతన బూత్ సమావేశం నిర్వహించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు బీజేపీ ప్రాముఖ్యతను వివరించారు. ఎమర్జెన్సీ కాలంలో అరెస్టయి జైలుకు వెళ్లిన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావుని బూత్ కమిటీ సభ్యులు, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ,కార్యక్రమ ఇన్చార్జ్ నరహరి లక్ష్మారెడ్డి , కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు బండ రాకేష్, శీతల రమేష్ చంద్ర, చంద్రగిరి వేణు, బొంగోని పరశురాములు తదితరులు ఘనంగా సన్మానించారు.

**45వ డివిజన్లో..**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పుర్సస్కరించుకొని పార్టీ విడుదల చేసిన కార్యాచరణలో భాగంగా కరీంనగరలోని 45వ డివిజన్లో బీజేపీ నాయకులు వాసాల అఖిల్ ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సర్దార్ బలబ్బీర్ సింగ్, బీజేపీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు 45వ డివిజన్ శక్తికేంద్రం ఇంచార్జి బొడ్డు అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసాల అఖిల్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల చదువు,ఆహారం నాణ్యత,అంగన్వాడీ వసతులు అలాగే గర్భిణీ స్త్రీలకు ఇచ్చే కోడిగుడ్లు,పాలు, బాలామృతం నాణ్యత మరియు ఇతర విషయాల గురించి అంగన్వాడీ ఉపధ్యాయురాలుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ బూత్ అధ్యక్షులు పగడాల సందీప్, కుమ్మరి దినేష్,బీజేపీ కార్యకర్తలు చింతల ఇందర్, పసికంటి వేణు,పార్టీ ఇతర నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ బిజెపి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, బిజెపి పట్ల ప్రజలకున్న విశ్వాసం, నమ్మకంతోనే 44 ఏళ్లలో దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు . భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ గావ్ చలో అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలో గావ్ చలో బస్తీ చలో ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపిని అడుగుపెట్టనీయమని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఈ సందర్భంగా ఫైర్ అయ్యారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపిని సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తూ, బ్రిటిష్ వాళ్ళ కంటే బిజెపి ప్రమాదకరమని వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. దేశాన్ని దోచుకున్న బ్రిటిష్ వాళ్లు సీఎం రేవంత్ రెడ్డికి గొప్పవాళ్లుగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని స్థాపించిన బ్రిటిష్ వాళ్లపై సీఎం రేవంత్ రెడ్డికి మమకారం ఎక్కువై వారిని కీర్తించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇలాగే గతంలో బిజెపి గురించి హేళనగా మాట్లాడి న కెసిఆర్ కు బిజెపి శక్తి ఏంటో తెలిసి వచ్చి ఆయన ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జ్ యాళ్ల సంజీవరెడ్డి మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి ఇప్పల నర్సింగాపూర్ 61,62,63 బూత్ అధ్యక్షులు పల్లె వీరయ్య, యాళ్ల లీల,బొడ్డు మహేష్, కార్యక్రమం కోఆర్డినేటర్లు




గంగిశెట్టి ప్రభాకర్ పోతుల సంజీవ్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పడారి కొమురయ్య, సబ్బని రమేష్,యాంసాని శశిధర్,నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, గుర్రం సంతోష్ కోలిపాక వెంకటేష్,గూడూరి రాంరెడ్డి,గూడూరి మల్లరెడ్డి,యాళ్ల కొండల్ రెడ్డి, పడారి కొమురయ్య, వేములహృతిక్, బోరుగాల అజయ్, యాళ్ల రాజిరెడ్డి, గాజ తిరుపతి,పిల్లి రాజు, మార్క మొగిలి, బొల్లావేణి మల్లయ్య, కంప రాజు, పిల్లి చంద్రమోగిలి,డోరి ఐలయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ONE FAMILY. ONE VISION. ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
సింగరేణి
ఉద్యోగులకు రిటైర్డ్ వారికి
క్యాష్ లెస్
నగదు రహిత వైద్య సేవలు
లాప్రో
స్కోపి సర్జరీ
Helpline :
9985 104 108
సివిల్ హాస్పిటల్ ప్రక్కన
కరీంనగర్